ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం
21 అక్టోబర్
2024





# ధైర్యం, త్యాగంతోనే విజయం

**మొదటి పేజీ తరువాయి**

గచ్చిబౌలిలోని ఇండియాన్‌స్కూల్‌ఆఫ్ బిజినెస్(ఐఎస్బీ)లో నిర్వహించిన లీడర్‌షిప్‌సమ్మిట్ లో సీఎం పాల్గొని, 'లీడర్ షిప్ ఇన్ న్యూ ఇండియా' అంశంపై మాట్లాడారు. హైదరాబాద్ నగరాన్ని ప్రపంచస్థాయి నగరంగా నిలబెట్టడంలో అందరి సహకారం కావాలని కోరారు. దేశంలోని నగరాలతో కాకుండా, న్యూయార్క్, ప్యారిస్, టోక్యో, సియోల్ వంటి నగరాలతో హైదరాబాద్ పోటీ పడాలని కోరుకుంటున్నట్టు సీఎం చెప్పారు. ఐఎస్బీ విద్యార్థులు హైదరాబాద్, తెలంగాణతో పాటు న్యూ ఇండియాకు బ్రాండ్ అంబాసిడర్లు అని, తెలంగాణను ట్రిలియన్ ఎకానమీ ఆర్థిక వ్యవస్థగా మార్చాలన్న లక్ష్యసాధనలో సహకరించాలని, వెళ్లే ప్రతి చోట తెలంగాణ, హైదరాబాద్ గురించి మాట్లాడాలని సూచించారు. రాష్ట్రంలో స్కిల్స్ యూనివర్సిటీ, గచ్చిబౌలిలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని, హైదరాబాద్ నగరాన్ని దేశానికి ఒక రోల్ మాడల్ గా, గ్లోబల్ లీడర్ గా తీర్చిద్దాలన్నదే తమ ఆలోచన అని సీఎం చెప్పారు. మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, ఇంరాగాంధీ, మన్మోహన్‌సింగ్, పీవీ నరసింహారావు సహా ఎంతోమం నాయకులు మనందరికీ ఆదర్శమని సీఎం అన్నారు. నాయకత్వ లక్షణాలను వారి నుంచే నేర్చుకున్నానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. నాయకులు డబ్బు, సమయం, వ్యక్తిగత జీవితం.. ఇలా అన్నీ త్యాగం చేయాలని, మంచి లీడర్ కావాంటే ధైర్యం, త్యాగం ఉండాలని, సిగ్గుపడకుండా ప్రజలతో మమేకమవ్వాలన్నారు. ఐఎస్‌బీలో ఉన్న వారంతా రాష్ట్రం, దేశానికి అంబాసిడర్లు అని పేర్కొన్నారు. హైదరాబాద్‌ను 600 మిలియన్ సిటీగా మార్చేందుకు మీ అందరి సహకారం కావాలన్నారు. తెలంగాణను ఇతర రాష్ట్రాలతో పోల్చనని, న్యూయార్క్, లండన్, పారిస్‌తో పోల్చాలనుకుంటాని చెప్పారు. మీరంతా తెలంగాణలో 2, 3 ఏళ్లు పనిచేయాలని, తమ



ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీల తరహాలో మంచి జీతాలు ఇవ్వలేకపోవచ్చు గానీ, మంచి సవాళ్లు, జీవితానికి సరిపడా నాలెడ్జ్ అందిస్తుందని చెప్పారు. దురదృష్టవశాత్తు ఒలింపిక్స్‌లో భారత్ స్వర్ణపతకాలు గెలవలేకపోయిం దని, అక్కడ అత్యధిక పతకాలు గెలవడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. వ్యాపారాల్లో రాణిస్తున్న వారు ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు రావాలని రేవంత్ పిలుపునిచ్చారు.

## జీవో 317పై కేబినెట్ సబ్ కమిటీ రిపోర్టు

హైదరాబాద్, అక్టోబర్20: జీవో 317పై మంత్రి వర్గ ఉపసంఘం సీం రేవంత్ రెడ్డికి తుది నివేదిక అందజేసిం. ఈ జీవోను 2021 డిసెంబర్ లో తీసుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దీనిపై కేబినెట్ సబ్ కమిటీ వేశారు. ఈ మంత్రి వర్గ ఉపసంఘాన్ని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ నేతృత్వంలో మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సభ్యులుగా ఏర్పాటు చేశారు. మంత్రి వర్గ ఉప సంఘం జీవోలోని సమస్యలపై పలుమార్లు ఉపాధ్యాయ సంఘాలు, ఉన్నతాధికారులు, మేధావులతో సమావేశం అయిం. దీంతో పాటు ఆన్‌లైన్‌ద్వారా ఉద్యోగుల అభిప్రాయాలను తీసుకుం. ఈ జీవోపై సీఎం త్వరలోనే అనుకూల నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. డిసెంబర్ 2021లో జీవో 317 ఇచ్చారు. దీని ప్రకారం ఉద్యోగాల కేటాయింపులో జోనల్ వ్యవస్థను తీసుకొచ్చారు. 2016లో 10 నుంచి 31 కొత్త జిల్లాలుగా తెలంగాణ పునర్వ్యవస్థీకరించిన తర్వాత ఈ జీవో వచ్చిం. ఈ జీవో జిల్లా కేడర్ పోస్టులకు ఉద్యోగాలు, బదిలీలపై నిర్ణయం తీసుకునే కేటాయింపు కమిటీలో జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖాధిపతులు ఉండడానికి అవకాశం కల్పిస్తుం. ఈ జీవో ప్రకారం సాధ్యమైనంత వరకు, భార్యాభర్తలు ఒక స్థానిక కేడర్‌లో ఉంచుతారు.

# చీఫ్ మినిస్టర్ కాదు.. చీటింగ్ మ్యాన్

**ఎనుముల కాదు.. ఎగవేతల రేవంత్**

**మోసం చేసిన కాంగ్రెస్‌ను నిలదీద్దాం**

**హామీలు అమలు చేసేదాకా వదలం**

**రైతు వ్యతిరేక రేవంత్ రెడ్డిపై పోరాటం చేద్దాం**

**అలయ్ బలయ్‌లో హరీశ్‌రావు పిలుపు**



**కరీంనగర్, అక్టోబర్20 :** రైతులను ఘోరంగా మోసం చేసిన కాంగ్రెస్‌పై ఊరుకుందామా? ఉరికిద్దామా? అని మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. కరీంనగర్‌జిల్లా కొత్తపల్లిలో మానకొండురు నియోజకవర్గ బీఆర్ఎస్ కుటుంబ ఆత్మీయ సమ్మేళనం అలయ్ బలయ్ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రసమయితో కసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ఉన్న పథకాలు రేవంత్‌బంద్‌చేసిండని, మాట తప్పిండని, పథకాలు ఎగ్గొట్టిండని, ప్రతి మహిళకు 25 వేల బాకీ పడ్డాడని విమర్శించారు. హామీలతో దగా చేశాడని ఆరోపించారు. ఆయన ఎనుముల రేవంత్ రెడ్డి కాదు, ఎగవేతల రెడ్డి అని విమర్శించారు. చీఫ్ మినిస్టర్ కాదు, చీటింగ్ మ్యాన్ అని అన్నారు. అన్ని పంటలకు బోనస్ అని మోసం చేసిండన్నారు. సన్నాలకు అని మాట మార్చి, ప్రభుత్వ సెంటర్ల వద్ద అమ్మితేనే ఆ బోనస్ ఇస్తా అంటున్నడు మాటలెక్కువ చేతలు తక్కువ అని విమర్శించారు. వర్షాలకు పత్తి దెబ్బ తిన్నదని, ఇప్పటి వరకు పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదన్నారు. ఒక్కో పంచాయతీ సెక్రెటరీ లక్షకు పైగా అప్పుల పాలయ్యిండని చెప్పారు. పండుగకు బుగ్గలు పెట్టేందుకు పైసలు లేని పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ వచ్చిందని, ప్రజలకు కష్టాలు మొదలయ్యాయని చెప్పారు. నిరుద్యోగ యువతపై అరాచకం చేస్తున్నారని, బందిపోట్లు, కిరాతకులు, దొంగలను కొట్టినట్లు ఇష్టం ఉన్నట్లు కొడుతున్నారని వాపోయారు. జీవో 29 రద్దు చేయాలంటే ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. రాజ్యాంగం ప్రకారం రావాల్సిన అవకాశాలను ఎందుకు అడ్డుకుంటున్నారని అన్నారు. పేదల హామీలు అమలు చేసే దాకా సీఎంను వదిపెట్టబోమని, వెంట పడుతామని స్పష్టం చేశారు. మళ్లీ కేసీఆర్ పాలన తెచ్చే వరకు అందరం కలిసి పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు.

# ప్రజాపాలన ఇదేనా?

హైదరాబాద్, అక్టోబర్20: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజాపాలన ఇదేనా? అని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పదేండ్ల తర్వాత వచ్చిన ఉద్యోగ అవకాశం మళ్లీ రాదని, తెలుగు అకాడమీ పుస్తకాలు చెల్లవని అంటున్నారని ఓ గ్రూప్స్ అభ్యర్థి రోదిస్తున్న వీడియోను ఆయన ట్విట్టర్ వేదికగా పోస్ట్ చేశారు.



కాంగ్రెస్ ప్రభుత్వంపై బండి సంజయ్‌సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇందిరమ్మ రాజ్యం ముసుగులో విద్వేశాల బజార్ తెరిచిందని విమర్శించారు. భవిష్యత్ తరం వీధుల్లో లాఠీచార్జీలతో విలపిస్తున్నప్పుడు రాష్ట్ర పునర్నిర్మాణం గురించి మాట్లాడే హక్కు లేదని కేంద్రమంత్రి మండిపడ్డారు.

# మోసపోకండి

**మొదటి పేజీ తరువాయి**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేశామని మంత్రి సీతక్క అన్నారు. పదేండ్లుగా వాయిదాలు పడుతున్న అన్ని ప్రభుత్వ ఉద్యోగాలను అధికారంలోకి రాగానే భర్తీ చేశామన్నారు. 15 వేల పోలీస్ ఉద్యోగాలు, 1,637 ఇంజినీరింగ్ పోస్టులు, 65 రోజుల్లోనే 11,067 ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేశామని గుర్తు చేశారు. 10 ఏండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఒక్కసారి డీఎస్సీ నిర్వహించలేదని, పేపర్ లీకేజీలు చేసి విద్యార్థుల జీవితాలతో ఆడుకుందని గులాబీ పార్టీపై ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ మాయ మాటలు నమ్మి మోసపోవద్దని ఈ సందర్భంగా నిరుద్యోగులకు మంత్రి సీతక్క కీలక విజ్ఞప్తి చేశారు. ఆదివారం హనుమకొండలో మంత్రి సీతక్క పర్యటించారు. పోలోజు శ్రీహరి రచించిన రాష్ట్ర భక్తి గీతాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ.. పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి, వారిని సన్మార్గంలో నడిపించే మార్గదర్శి గురువు అని అన్నారు. త్లదండ్రుల తర్వాత అంతటి బాధ్యత చూపే ఆదర్శమూర్తి ఉపాధ్యాయుడని, తల్లిదండ్రులు కనిపెంచితే, గురువులు పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పి సన్మార్గంలో నడిపిస్తారని చెప్పారు. భాషోపాధ్యాయులకు పదోన్నతులిచ్చిన ప్రజా ప్రభుత్వానికి మీ ఆశీర్వాదం ఉండాలని కోరారు.

# ఢిల్లీలో భారీ పేలుడు

**మొదటి పేజీ తరువాయి**

రాజధానిలో సంచలనంగా మారిం. ప్రస్తుతం పేలుడు కేసుని విచారించేందుకు నేషనల్ ఇన్వెస్టిగేషన్ అథారిటీ(ఎన్ఐఏ) రంగంలోకి దిగిం. ఈ పేలుడులో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పేలుడు శబ్ధం 2 కిలో మీటర్ల వరకు వినిపించినట్లు ప్రజలు చెబుతున్నారు. పేలుడు నుంచి వచ్చిన షాక్ వేవ్స్ వల్ల పక్కనే ఉన్న భవనాలు, వాహనాల అద్దాలు ధ్వంసమయ్యాయి. షాక్ వేవ్ ప్రభావాన్ని సృష్టించే విధంగా పేలుడు పదార్థాలను ఉంచినట్లు తెలుస్తోం. ప్రాథమిక సమాచారం ప్రకారం.. పేలుడులో ఘన లేదా ద్రవ పదార్థాలను వాడినట్లు తెలుస్తోం. ఇలాంటి కొన్ని సందర్భాల్లో చాలా వేడిని, దట్టమైన, అధిక పీడనం కలిగిన వాయువుగా మార్చబడుతుందని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. పేలుడు నుంచి వచ్చిన పదార్థాలు మొదట్లో చుట్టుపక్కల గాలిలోకి చాలా వేగంగా విస్తరించాయి. రిఫ్లెక్టివ్ ప్రెజర్ వల్ల షాక్ వేవ్స్ ఏర్పడుతాయని చెబుతున్నారు. ఈ షాక్ వేవ్స్ వల్ల హై ప్రెజర్ ఎయిర్ బయటకు వెలువడుతుం. దీంతో సూపర్ సోనిక్ వేగంతో బయటకు వచ్చే ఈ ఎయిర్ భవనాలు, వాహనాల కిటికీలను దెబ్బతీస్తుం. సోర్సెస్ ప్రకారం.. సైట్ వద్ద ఎలాంటి మెటల్ లాంటి వస్తువులు, బాల్ బేరింగ్స్ లేదా ఎలక్ట్రానిక్ పరికరాలు కనుగొనబడలేదు. ఈ ప్రాంతంలోని షాపులకు ఓ సందేశం ఇచ్చేలా పేలుడు జరిగిందని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ పేలుడులో పలు దుకాణాలు, నిర్మాణాలు దెబ్బతిన్నాయి, అయితే ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణనష్టం లేదా గాయాలు కాలేదు. ఎన్ఐఏ అధికారుల బృందం ఘటనా స్థలానికి చేరుకుని, పేలుడు వెనుక ఏమైనా ఉగ్రవాద సంబంధాలు ఉన్నాయా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. పేలుడుకి గల కారణాలు తెలుసుకునేందుకు ఆ ఏరియాల్లోని సీసీటీవీ ఫుటేజీని స్కాన్ చేస్తున్నారు. పేలుడు ఘటనపై కేంద్ర హోంశాఖ (ఎంహెచ్ఏ) ఢిల్లీ పోలీసుల నుంచి నివేక కోరింది.

# జీతాలిచ్చే పరిస్థితిలో రాష్ట్రం లేదు

మేడ్చల్, అక్టోబర్20 : ఉద్యోగులకు జీతాలిచ్చే పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం లేదని బీజేపీ నేత, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మండిపడ్డారు. రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయింది అని వాళ్లే చెబుతున్నారన్నారు. మాటలు గొప్పగా ఉన్నాయి గానీ, చేతలు ఏమి లేని ఎద్దేవా చేశారు. ఆదివారం మేడ్చల్ మండలం గుండ్లపోచంపల్లిలో బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌లో ఈటల రాజేందర్ పాల్గొని మాట్లాడారు. చెరువుల చుట్టూ ఇల్లు కట్టుకున్న వాళ్లు 99 శాతం మం అక్రమాలు కావని అన్నారు. పట్టాభూముల్లో ప్రభుత్వ అనుమతులతో కట్టుకున్నవని వెల్లడించారు. దొంగల్లాగా ఆ ఆశల సౌధాలను కూలగొట్టడాన్ని తాను తీవ్రంగా వ్యతిరేకించానని తెలిపారు. మొత్తానికి ప్రజల కోపాగ్రానికి గివచ్చి, కూలగొట్టం అని నంగనాచి మాటలైతే



మాటలాడుతున్నారని విమర్శించారు. మరోవైపు రెండు నెలల్లో ఆరు హిందూ దేవాలయాలను ధ్వంసం చేశారని, కానీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. హైదరాబాద్ లో బాంబు పేలుళ్లతో ఇప్పుడిప్పుడే తేరుకుంటున్నామన్నారు. ప్రధాని మోడీ టెర్రరిజం మీద, ఉన్మాదుల మీద ఉక్కుపాదం పెట్టారని అన్నారు. ఈ ఉన్మాదులను ప్రపంచంలో ఎక్కడ ఉన్నా వపెట్టం అని హెచ్చరించారన్నారు. ఉన్మాదులను పెంచి పోషించడం పాముకు పాలు పోసి పెంచడమేనని అన్నారు. ఘటనలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించక పోతే, కేంద్రం ఇన్వాల్వ్ కావాల్సి వస్తుందన్నారు. అదేవిధంగా మేడ్చల్, శామీర్ పేట వరకు మెట్రో తీసుకురావాలని ఇప్పటికే పార్లమెంట్‌లో మాట్లాడానని గుర్తుచేశారు. ఆ ప్రయత్నం కొనసాగిస్తానని అన్నారు. ఇదిలా ఉండగా ముత్యాలమ్మ దేవాలయం వద్ద గాయపడిన సాయి కుమార్ గౌడ్‌ను ఓల్డ్ బోయినపల్లిలో ఈటల రాజేందర్ పరామర్శించారు.

# మరో వివాదంలో కౌశిక్‌రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్20: తరచూ ఏదో ఓ వివాదంలో ఇరుక్కునే హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మరో వివాదంలో చిక్కుకున్నట్టు కనిపిస్తోం. గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు చీర గాజులు చూపిస్తూ చేసిన వ్యాఖ్యలు రాజకీయ ప్రకంపనలు సృష్టించగా.. ఆ తర్వాత శేరింగంప్ల ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతో నువ్వెంత అంటే నువ్వెంతా అంటూ చేసుకున్న విమర్శలు దాడులకు దారి తీయటం సంచలనంగా మారిం. ఆ ఘటన తర్వాత సైలెంట్ అయిన పాడి కౌశిక్ రెడ్డి.. తాజాగా మరోసారి తెరపైకి వచ్చారు. ఆవారం తన సతీమణి శాలిని జన్మదినం సందర్భంగా.. ఆయన తన సోషల్ మీడియా అకౌంట్ల వేకగా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలో.. తన సతీమణితో ఉన్న ఫొటోలు, వీడియోలను పంచుకున్నారు. అయితే.. ఆ ఫొటోలు, వీడియోలు.. తెలంగాణ లో ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాగిరిగుట్టపైన తీసుకున్నవి కావటమే ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి. తన సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వీడియోలు, ఫొటోలు ఇప్పుడు వైరల్‌గా మారగా.. వాటిపై చర్చ నడుస్తోం. కౌశిక్ రెడ్డి పంచుకున్న ఫొటోల్లో.. ఆలయ వీధుల్లో తన భార్యతో కసి ఉన్న ఫొటోలతో పాటుగా తన భార్య సింగిల్‌గా తీయించుకున్న ఫొటోలు కూడా ఉన్నాయి. ఫొటోలే కాకుండా.. వీడియోలు కూడా ఉండగా.. వాటికి మంచి మెలోడీ సాంగ్ పెట్టి రీల్స్ రూపంలో పోస్ట్ చేశారు. అయితే.. తన భార్య శాలితో కలిసి యాదాగిరిగుట్టపైన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి.. ఆలయ నియమ, నిబంధనలకు వ్యతిరేకంగా ఫొటో షూట్ నిర్వహించుకున్నారంటూ నెట్టింట చర్చ మొదలైంది.

# వాటి జోలికి వెళ్లం

**సీఎం ఆదేశాలకు కట్టుబడి ఉంటాం**

**అనుమతులున్న వారు భయపడొద్దు**

**హైడ్రా కమిషనర్‌రంగనాథ్ స్పష్టం**

హైదరాబాద్, అక్టోబర్20: అనుమతులున్న నిర్మాణాలను హైడ్రా కూల్చివేయబోదని ఆ సంస్థ కమిషనర్ ఏవీ రంగనాథ్ మరోసారి స్పష్టం చేశారు. చట్టబద్ధమైన అనుమతులతో నిర్మాణాలు చేపట్టిన వారెవరూ భయపడాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు. ఆయన ఆదివారం మీడియాతో ముచ్చటించారు. చెరువుల వద్ద అనుమతులున్న నిర్మాణాలను సైతం కూల్చివేస్తామంటూ ప్రచారం జరుగుతోందని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. ఈ ప్రచారంలో ఏ మాత్రం వాస్తవం లేదని ఆయన కొట్టిపారేశారు. అనుమతులున్న నిర్మాణాలను కూల్చబోమని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే స్పష్టం చేశారని చెప్పారు. సీఎం ఆదేశాలకు హైడ్రా కట్టుబడి ఉంటుందని ఏవీ రంగనాథ్ స్పష్టత ఇచ్చారు. ప్రభుత్వ స్థలాలను, చెరువులను, కుంటలను, నాలాలను కబ్జా చేసినవారికి మాత్రమే హైడ్రా ఒక భూతం లాంటిదని శనివారం రేవంత్ రెడ్డి మాట్లాడారు. పేదలను మాత్రం ప్రభుత్వం ఆదుకుంటుందని స్పష్టం చేశారు. హైడ్రా, మూసీ పునరుజ్జీవనం వేర్వేరు అంశాలని సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. బీఆర్ఎస్ వాళ్లు అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. మూసీని గత పాలకులు పట్టించుకోలేదని అన్నారు.

# చికెన్‌బిర్యానీలో కప్ప

హైదరాబాద్, అక్టోబర్20: చికెన్ బిర్యానీ అంటే.. హైదరాబాద్ వాసులకే కాదు చాలా మంకి ఓ ఎమోషన్. ఏ చిన్న సంతోషకరమైన సందర్భం వచ్చినా దాన్ని బిర్యానీతో సెలెబ్రెట్ చేసుకుంటుంటారు. మటన్ బిర్యానీ, ప్రాన్స్ బిర్యానీ, ఫిష్ బిర్యానీ ఇలా ఎన్ని ఉన్నా.. చాలా మంకి చికెన్ బిర్యానీ అంటేనే ఇష్టం. అయితే.. చికెన్ బిర్యానీ రుచికరంగా రావాలంటే.. సాధారణంగా చికెన్‌తో పాటు లవంగాలు, యాలాకులు, దాల్చిన చెక్క లాంటి సుగంధద్రవ్యాలతో పాటు పుదీనా, కొత్తమీర వేసి.. పైనుంచి నెయ్యి వేస్తుంటారు. కానీ.. ఈ మధ్య మాత్రం జెర్రిలు, కప్పలు కూడా వేస్తున్నారు. ఇటీవలే.. తెలంగాణలోని ఓ ప్రముఖ రెస్టారెంట్‌లో బిర్యానీలో జెర్రి ఉడకిన ఘటన వెలుగు చూడగా.. ఇప్పుడు ఏకంగా కప్పను వేసి ఉడికించిన ఘటన వెలుగులోకి వచ్చిం. అ ఏదో ఓ హోటల్‌లోనో, లేదా రెస్టారెంట్‌లోనో కాదు.. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ట్రిపుల్‌ఐటీలోని మెస్‌లో ఈ ఘటన జరిగిం. ఇ కాస్తా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. %-% ఏం జరిగిందంటే..గచ్చిబౌలి ట్రిపుల్‌ఐటీలోని కదంబ మెస్‌లో విద్యార్థులకు బుధవారం (అక్టోబర్ 17న) బిర్యానీ పెట్టారు. అయితే, ఓ విద్యార్థికి వడ్డించిన బిర్యానీలో చికెన్ పీస్‌తో పాటు కప్ప కూడా వచ్చిం. అ చూసి ఒక్కసారిగా విద్యార్థికి కడుపులోని పేగులు దేవేసినంత పనైం. అయితే.. బిర్యానీ వండిన తర్వాత.. వడ్డించే గ్యాప్‌లో దారితప్పి వచ్చిన కప్ప అందులో పడిందనుకుందామా అంటే.. అ చనిపోయి పూర్తిగా ఉడికిపోయిన స్థితిలో మసాలాతో కనిపిస్తోం. దీన్ని బట్టి ఆ కప్ప కూడా బిర్యానీతో పాటే ఉడికినట్టుగా తెలుస్తోం. ఇందుకు సంబంధించిన ఫొటోలు ఇప్పుడు.. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బిర్యానీలో మొన్నటివరకు బొద్దింకనో, ఈగలో, దోమలో వచ్చాయంటే.. ఏదో కనిపించలేదేమో వచ్చాయని సర్దిచెప్పుకుంటే.. ఇప్పుడు ఏకంగా కప్పే దర్శనమివ్వటం అందరినీ అవాక్కయ్యేలా చేస్తోం. ఇది కచ్చితంగా మెస్ నిర్వాహకుల నిర్లక్ష్యానికి నిదర్శనమే అని మండిపడుతున్నారు. బిర్యానీలో ఓ కప్పను ఉడికించారంటే ఎంత జాగ్రత్తగా భోజనాలు వండుతున్నారన్నది ఇట్టే తెలిసిపోతుందని వాపోతున్నారు.

# హోటల్ లో 122 కిలోల కుళ్లిన చికెన్

నిజామాబాద్, అక్టోబర్20 : నిజామాబాద్‌లోని రెండు ఇంటర్నేషనల్‌హోటళ్లలో షాకింగ్ విషయాలు వెలుగు చూశాయి. నిజామాబాద్‌జిల్లా కేంద్రంలోని లాహరి, వంశీ ఇంటర్నేషనల్ హోటల్స్ లో ఫుడ్ సేఫ్టీ అధికారులు శనివారం రాత్రి తనిఖీలు చేశారు. ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆదేశాలతో అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్‌వీ జోతిర్మయి ఆధ్వర్యంలో అధికారులు స్టార్ హోటల్స్, ప్రముఖ హోటల్స్ , రెస్టారెంట్లలో దాడులు నిర్వహించారు. లహరి హోటల్ లో 122 కిలోల కుళ్లిన మాంసం ఉత్పత్తులు, ప్రమాదకరమైన రంగులు కపిన చికెన్ గుర్తించారు. బూజు పట్టిన కూరగాయలు, ఫంగస్ ఉన్న మిర్చి మసాల పెస్ట్ ల నిల్వలపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వంశీ హోటల్ లో 24 వేల విలువ చేసే హానికరమైన రంగులతో కూడిన మాంసపు ఉత్పత్తులు గుర్తించారు. రెండు ఇంటర్ నేషనల్ హోటల్స్ కు నోటీసులు జారీ చేశారు. ప్రజారోగ్యం తో చెలగాటం అడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి తప్పులు పునరావృతం చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అధికారులు మందంచారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం
21 అక్టోబర్
2024





# నాడు విస్మరించి నేడు మొసలి కన్నీరు



**మొదటి పేజీ తరువాయి**

అధికారంలో ఉన్నప్పుడు రైతుల సంక్షేమాన్ని విస్మరించిన బీఆర్ఎస్.. నేడు మొసలి కన్నీరు కారుస్తూ ధర్నా చేయడం హాస్యాస్పదమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎద్దేవా చేశారు. ఆదివారం ఖమ్మం నగరంలోని పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రైతులకు దాదాపు 50 వేల కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల కాలంలో ఎగ్గొట్టిన రైతు రుణమాఫీ సొమ్మును తాము మొన్న చెల్లించామని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ వ్యవస్థలను భ్రష్టు పట్టించారని ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయలేదని గుర్తుచేశారు. నేడు తాము ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ రుణమాఫీ చేస్తున్నామని చెప్పారు. దీపావళి నుంచి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని వెల్లడించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. %-% విలీన గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యంఖమ్మంలో నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలు, విలీన గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత కృస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఖాళీ స్థలాల్లో నీరు నిలవడం కారణంగా కాలనీవాసులు దోమలు, చెత్తతో ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉ ండకుండా యజమానులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని, సంబంధిత భూ యజమానులు స్పందించని పక్షంలో నోటీసులు జారీ చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. మన్న నమ్ముకున్న ప్రజలకు న్యాయం చేసే శగా అధికారులు, ప్రజాప్ర తినిధులు పని చేయాలని సూచించారు. వరదల కారణంగా ముంపునకు గురైన ఇండ్లకు ఇప్పటి వరకు కొంత మంకి పరిహారం అందలేదని దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. నిజంగా వారు పేదలై ఉండి ముంపునకు గురై ఉంటే సర్వే నిర్వహించి పరిహారం అందజేస్తామని స్పష్టంచేశారు.

# విద్య పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి..

## తగదు అంటూ జనగామలో రౌండ్ టేబుల్ సమావేశం




జనగామ, అక్టోబర్ 20: (రోమింగ్ న్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగాన్ని కాపాడడంలో నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తుందని జనగామ జిల్లా వ్యాప్తంగా అనేకమంది విద్యావేత్తలు ఆదివారం ఇక్కడ మాట్లాడుతూ ఆవేదన వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటి జనగామ జిల్లా శాఖ ఏర్పాటు చేసిన రౌండు టేబుల్ సమావేశంలో వక్తలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు . 30 వేల పాఠశాలలను నిర్లక్ష్యానికి గురిచేస్తూ మండలానికి ఒక ఇంటెగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను, నియోజక వర్గానికో ఇంటర్నేషనల్ పాఠశాలను ఏర్పాటు చేస్తూ విద్యా రంగంలో మరో అంతరాల దొంతరను చేర్చడం శోచనీయమన్నారు. విద్యా రంగానికి బడ్జెట్ లో 15 శాతం నిధులు కేటాయిస్తానని హామీ పడి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 7.3 శాతం నిధులు కేటాయిం చడం, ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ పేరుతో రేషనలైజేషన్ జివో 25 ను అమలు చేయడం గత పాలకుల విద్యా వ్యతిరేక విధానాలకు భిన్నంగా ఏమి లేవన్నారు. విద్యా రంగాన్ని కాషాయీకరించడానికే సిలబస్ నుండి డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతాన్ని, పీరియాడిక్ టేబుల్ ని తొలగించారన్నారు. కేంద్రీకరణ, కార్పోరేటీకరణ, కాషాయీకరణకు దోహదపడే జాతీయ విద్యా విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలుచేయరాదన్నారు. బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం 10 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 20 శాతం నిధులు కేటాయించాలన్నారు. 1 నుండి 3 తరగతులను అంగన్ వాడీ కేంద్రాల్లో కలిపి ప్రాథమిక విద్యను ధ్వంసంచేయకూడదన్నారు. విద్యా బోధనాభ్యసన కార్యక్రమాలకు విఘాతం కలిగించే అనాలోచిత, అసంబద్ధ, అశాస్త్రీయ విధానాలను ప్రభుత్వం విడనాడాలన్నారు.

ఈ రౌండు టేబుల్ సమావేశానికి విద్యాపరిరక్షణ కమిటి అధ్యక్షులు బి.లక్ష్మయ్య అధ్యక్షత వహించగా ప్రధానకార్యదర్శి ఇప్ప రాంరెడ్డితో పాటు రాష్ట్ర నాయకులు డి. శ్రీనివాస్, అధ్యాపక జ్వాల సంపాదకురాలు కళావతి, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అహల్య, సోషల్ వర్కర్ సాధిక్ అలీ, సిపిఐ టౌన్ కమిటీ నాయకులు సోమయ్య, యంఆర్ పియస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ళ ఉపేందర్, టిఎస్ యుటిఫ్ జిల్లా అధ్యక్షులు పి. చంద్రశేఖర్ మరియు నాగులరాజు, చొక్కయ్య, అప్సర్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రాల నెపంతో కుటుంబంపై దాడి

## *పోలీసులను ఆశ్రయించిన బాధితులు..*

## *13 మందిపై కేసు నమోదు చేసిన పోలీసులు*

తూప్రాన్, అక్టోబర్20 : మంత్రాల నెపంతో ఓ కుటుంబంపై 13 మంది దాడి చేశారు. ఈ ఘటన మెదక్జిల్లా తూప్రాన్మండలం కిష్టాపూర్ గ్రామంలో శనివారం జరిగింది. ఎస్సై శివానందం వివరాల ప్రకారం.. కిష్టాపూర్ గ్రామానికి చెందిన దళిత సామాజిక వర్గానికిచెంన భూమెల్ల పోచయ్య మూడు నెలల కిందట అనారోగ్యంతో చనిపోయాడు. శుక్రవారం మృతుడి భార్య కమలమ్మ, కుమారుడు స్వామి, కోడలు నవనీత పెద్దకర్మ(పెద్దలకు) జరుపుకున్నారు. అదే సామాజిక వర్గానికి చెందిన 13 మం మృతుడు 'పోచయ్య ఆత్మ మా ఇళ్ల చుట్టూ తిరుగుతుంది.. నీవే ఆత్మ తిరగడానికి మంత్రాలు చేశావు'.. అంటూ బూతులు తిడుతూ మూకుమ్మడిగా కుమారుడు స్వామిపై దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. అడొచ్చిన భార్య నవనీత, తల్లి కమలమ్మను చితకబాదారు. దీంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టామని ఎస్సై శివానందం పేర్కొన్నారు.


# కొండపైన షెడ్డును ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

## విరాళాల సేకరణ కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్ : తెలంగాణ ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట కొండపైన వయోవృద్ధులు, దివ్యాంగులు,చిన్న పిల్లల తల్లులు బ్యాటరీ వాహనం కోసం వేచి ఉండు షెడ్డును ఆదివారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వృద్ధులను బ్యాటరీ వాహనం లో ఎక్కించుకొని కొండపైకి తీసుకొని వెళ్లారు. అనంతరం యాదగిరిగుట్ట దేవస్థానానికి దాతలు అందించే విరాళాల సేకరణ కోసం ప్రత్యేకమైన కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మొదటి విరాళంగా లక్ష నూట పదహారు రూపాయలను దేవస్థానానికి అందజేశారు. అనంతరం శ్రీ లక్ష్మి నరసింహస్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు... ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్,కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు,ఆలయ అధికారులు,అర్చకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.





# ఐకెపి వద్ద కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం గౌరయిపల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు సెంటర్ ని ఆదివారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య గారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్,ప్రజా ప్రతినిధులు, అధికారులు, యాదగిరిగుట్ట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# జనగామ జిల్లా గొల్లపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

## ఇద్దరు యువకుల మృతి

జనగామ, అక్టోబర్ 20: (రోమింగ్ న్యూస్) జనగామ జిల్లా జనగామ-సూర్యాపేట ప్రధాన రహదారి పై గొల్లపల్లి స్టేజి వద్ద ఆదివారం జరిగిన ఘోర రోడ్డు లో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు . ఏపీ టి ఎస్ 0985గల టాటా టీఎస్6836 నెంబరు గల టీవీఎస్ ద్విచక్ర వాహనం ఢీకొని జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ప్రయాణికుల మృతదేహాలు, నుజ్జైన టీవీఎస్ బైక్ రోడ్డుపై చెల్లా చెదురుగా పడి ఉన్నాయి. ఎదురెదురుగా వస్తున్నాయి రెండు వాహనాలు వల్ల టీవీఎస్ పై ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసుల ద్వారా తెలిసింది. ఈ ప్రమాదంలో మరో ముగ్గురికి తీవ్రగాయాలు కాగా అంబులెన్స్ లో ఏరియా ఆసుపత్రికి అక్కడికి చేరుకున్న స్థానికులు తరలించారు . సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేయగా సబ్ ఇన్స్పెక్టర్ సృజన్ కుమార్ పూర్తి వివరాలు సేకరిస్తూ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.





## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య పర్యటన వివరాలు

తేదీ:- 21-10-2024
సోమవారం

1:ఉదయం 10:30 నిమిషాలకు యాదగిరిగుట్ట పట్టణంలో యాదవ సత్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు.

2: ఉదయం 11:20 పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పాత మున్సిపల్ కార్యాలయంలో పోలీస్ అమరవీరులకు నివాళు లర్పించి,అన్నదాన కార్యక్రమంలో పాల్గొంటారు.

3: ఉదయం 12:00 నిమిషాలకు మోటకొండూరు మండలం కేంద్రం నుండి చాడ వరకు నిర్మించబోయే బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం
21 అక్టోబర్
2024





# తొలి టెస్టులో టీమిండియా ఓటమి

## 1-0 ఆధిక్యంలోకి న్యూజిలాండ్.. 36 ఏండ్ల తర్వాత భారత్‌గడ్డపై కివీస్‌విజయకేతనం



బెంగళూరు: ఆశలు అడియాశలయ్యాయి.. భారత బౌలర్ల నుంచి అద్భుతాలేమీ జరుగలేదు. వరుస విజయాలతో దూసుకెళుతున్న టీమిండియాకు గట్టి ఝలక్ తగిలింది. ఆఖరి రోజు ఆదివారం 107 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని న్యూజిలాండ్ పెద్దగా కష్టపడకుండానే ఛేదించింది. దీంతో 8 వికెట్ల తేడాతో నెగ్గిన లాథమ్ సేన.. భారత గడ్డపై చిరస్మరణీయ విజయాన్నందుకుంది. ఎందుకంటే.. ఒకటి కాదు, రెండు కాదు ఏకంగా 36 ఏళ్ల తర్వాత వారికి దక్కిన టెస్టు గెలుపిది. అప్పు డెప్పుడో 1988లో చివరిసారిగా వాంఖడే మైదానంలో కివీస్ నెగ్గింది. ఆ తర్వాత మళ్లీ ఇప్పుడే. కివీస్ రెండో ఇన్నింగ్స్‌లో 27.4 ఓవర్లలో 2 వికెట్లకు 110 పరుగులు చేసి గెలిచింది. విల్ యంగ్ (48 నాటౌట్), ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ రచిన్ రవీంద్ర (39 నాటౌట్) అజేయంగా నిలిచారు. బుమ్రాకు రెండు వికెట్లు దక్కా యి. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 46, రెండో ఇన్నింగ్స్‌లో 462 పరుగులు చేయగా, కివీస్ తొలి ఇన్నింగ్స్‌లో 402 పరుగులు చేసింది. రెండో టెస్టు పుణెలో 24 నుంచి జరుగనుంది.

**'రెండో' బంతికే వికెట్ పడినా..:**

శనివారం సాయంత్రం నుంచి కురిసిన వర్షం ఆదివారం ఉదయం వరకు కొనసాగింది. సరిగ్గా మ్యాచ్ సమయానికి ఆగినా.. మైదానాన్ని సిద్ధం చేసేందుకు సమయం పట్టింది. దీంతో గంట ఆలస్యంగా ఆట ఆరంభమైంది. అయితే పిచ్‌ను రాత్రంతా కప్పి ఉంచడంతో పాటు పగుళ్లు కూడా కనిపిస్తుండడం, ఆకాశం మేఘావృతంగా ఉండడంతో భారత బౌలర్లు కివీసను ఇబ్బందిపెట్టగలరనిపించింది. దీనికి తగ్గట్టుగానే పేసర్లు చక్కటి బౌన్స్ రాబట్టారు. నాలుగోరోజు ఆట చివర్లో తొలి ఓవర్‌ను నాలుగు బంతులకే ముగించిన విషయం తెలిసిందే. ఇక, ఐదోరోజు ఆటలో బుమ్రా ఆ ఓవర్‌ను కొనసాగిస్తూ రెండో బంతి (ఆరోది)కే ఓపెనర్ లాథమ్ (0)ను ఎల్బీ చేశాడు. లాథమ్ డీఆర్ఎసకు వెళ్లినా ఫలితం లేకపోయింది. అటు సిరాజ్ పకడ్బందీగా బంతులేస్తూ తన తొలి ఓవర్‌ను మెయిడిన్‌గా ముగించాడు. ముఖ్యంగా బుమ్రా బంతులు కివీస్ బ్యాటర్లను తాకుతూ భయపెట్టాయి. కివీస్ తొలి పది ఓవర్లలో 21 రన్స్ చేసింది. 13వ ఓవర్‌లో కాన్వేను బుమ్రా ఎల్బీ చేసినా అంపైర్ నాటౌట్ ఇవ్వడంతో భారత్ రివ్యూకు వెళ్లి ఫలితం సాధించింది. దీంతో 35/2 స్కోరుతో కివీస్ కాస్త ఇబ్బందుల్లో పడినట్టు కనిపించినా.. రచిన్ రాగానే రెండు ఫోర్లతో పరిస్థితిని మార్చేశాడు. దీనికితోడు చక్కగా వెలుతురు కూడా రావడం కివీసకు కలిసొచ్చింది. అటు యంగ్ కూడా 14వ ఓవర్‌లో వరుస ఫోర్లతో ఎదురుదాడికి దిగాడు. కుల్దీప్ ఓవర్లలో యంగ్ సిక్సర్, రచిన్ 3 ఫోర్లు కొట్టడంతో పరుగులు వేగంగా వచ్చాయి. దీంతో ఇక భారత్‌కు ఎలాంటి ఆశలు లేకపోయాయి. 28వ ఓవర్‌లో సింగిల్‌తో యంగ్ తమ జట్టుకు అద్భుత విజయాన్నందించాడు.

ఇన్నింగ్స్‌లో ఎక్కువ పరుగులు (462) చేసినా ఓడడం భారత్‌కిదే తొలిసారి

మొదటి రోజు ఆట వర్షార్పణమైనా ఫలితం రావడం భారత గడ్డపై ఇది మూడోసారి. గతంలో కివీస్ (1976లో), ఆసీస్ (2013)లపై భారత్ గెలిచింది.

భారత పర్యటనలో కివీస్ ఆడిన 37 టెస్టుల్లో కేవలం ఇది మూడో విజయం. 1969, 1988లో ఒక్కో టెస్టు నెగ్గింది.

**ఆ 3 గంటల ఆటతో అంచనాకు రావద్దు**

ఈ మ్యాచ్ ఫలితం గురించి సీరియస్‌గా ఆలోచించాల్సిన అవసరం లేదు. ఎందుకంటే తొలి ఇన్నింగ్స్‌లో ఆ 3 గంటల ఆటతోనే భారత జట్టు స్థాయిని అంచనా వేయలేరు. రెండో ఇన్నింగ్స్‌లో మేం పుంజుకున్న తీరు కూడా గమనించాలి. కొన్ని పొరపాట్లు చేసి ఫలితం అనుభవించాం. కానీ ఆ మాత్రానికే అంతా అయిపోయిందని భావించవద్దు. గతంలోనూ ఇలాగే జరిగి అద్భుతంగా పుంజుకున్నాం. పంత్‌ను జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం ఉంది కాబట్టి కీపింగ్‌కు దించలేదు. - రోహిత్ శర్మ

**ఓడినా టాప్‌లోనే..**

న్యూజిలాండ్‌తో తొలి టెస్టును ఓడినా వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప పట్టికలో భారత జట్టు (98 పాయింట్లు) టాప్‌లోనే ఉంది. విజయాల శాతం మాత్రం 74.24 నుంచి 68.06కి పడిపోయింది. ఆస్ట్రేలియా (62.50), శ్రీలంక (55.56) టాప్-3లో ఉన్నాయి. ఈ గెలుపుతో కివీస్ ఆరో స్థానం నుంచి నాలుగో స్థానానికి ఎగబాకింది. మరోవైపు భారత్ డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరాలంటే రాబోయే టెస్టులు కీలకంగా మారాయి. ఆడాల్సిన ఏడు టెస్టుల్లో కనీసం ఐదింటిని గెలిస్తే నేరుగా ఫైనల్‌కు వెళుతుంది.

స్కోరుబోర్డు

భారత్ తొలి ఇన్నింగ్స్: 46

కివీస్ తొలి ఇన్నింగ్స్: 402

భారత్ రెండో ఇన్నింగ్స్: 462

కివీస్ రెండో ఇన్నింగ్స్: టామ్ లాథమ్ (ఎల్బీ) బుమ్రా 0బీ కాన్వే (ఎల్బీ) బుమ్రా 17బీ యంగ్ (నాటౌట్) 48బీ రచిన్ (నాటౌట్) 39బీ ఎక్స్‌ట్రాలు: 6బీ మొత్తం: 27.4 ఓవర్లలో 110/2. వికెట్ల పతనం: 1-0, 2-35. బౌలింగ్: బుమ్రా 8-1-29-2బీ సిరాజ్ 7-3-16-0బీ జడేజా 7.4-1-28-0బీ కుల్దీప్ 3-0-26-0బీ అశ్విన్ 2-0-6-0



## వాషింగ్టన్‌కు పిలుపు

### చివరి రెండు టెస్టులకు ఎంపిక

న్యూఢిల్లీ: న్యూజిలాండ్‌తో తొలి టెస్ట్‌లో 8 వికెట్లతో ఓడిన నేపథ్యంలో జాతీయ సెలెక్టర్లు కీలక నిర్ణయం తీసుకున్నారు. కివీసతో జరిగే చివరి రెండు టెస్ట్‌లకు ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌కు అదనంగా చోటు కల్పించారు. దాంతో జట్టు సభ్యుల సంఖ్య 16కు చేరింది. రెండో టెస్ట్ ఈనెల 24 నుంచి పుణెలో జరగనుంది. ఢిల్లీతో జరుగుతున్న రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో తమిళనాడు ఆటగాడు సుందర్ 152 రన్స్ చేశాడు.



## ఇన్‌స్టాగ్రామ్‌లో అంతుచిక్కని పోస్ట్ పెట్టిన రిషబ్ పంత్

ఇన్‌స్టాగ్రామ్‌లో అంతుచిక్కని పోస్ట్ పెట్టిన రిషబ్ పంత్

న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టెస్టులో టీమిండియా స్టార్ ప్లేయర్ రిషబ్ పంత్ గాయపడ్డ విషయం తెలిసిందే. మోకాలికి సర్జరీ జరిగిన ప్రదేశంలోనే బంతి తగలడంతో వాపు వచ్చింది. దీంతో అతడు ఆట 2వ రోజున మైదానం వీడాడు. దీంతో ధృవ్ జురెల్ వచ్చి కీపింగ్ చేశాడు. ఇక ఆట నాలుగవ రోజు బ్యాటింగ్‌కు దిగిన పంత్ అదరగొట్టాడు. కేవలం ఒకే ఒక్క పరుగు తేడాతో సెంచరీని కోల్పోయాడు. అయితే బెంగళూరు టెస్ట్ మ్యాచ్‌లో ఓటమి అనంతరం రిషబ్ పంత్ తన ఉద్దేశం ఏంటో అర్థంకాని ఒక నిగూడార్థంతో ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక పోస్ట్ షేర్ చేశాడు. "కొన్నిసార్లు నిశ్శబ్దంగా ఉండడమే ఉత్తమం. దేవుడే చూసుకుంటాడు" అని రాసుకొచ్చాడు.

న్యూజిలాండ్ చేతిలో ఓటమి అనంతరం పంత్ పెట్టిన ఈ పోస్ట్ ఆసక్తికరంగా మారింది. మరోవైపు బెంగళూరు టెస్టులో టీమిండియా మద్దతు తెలిపిన అభిమానులకు కృతజ్ఞతలు చెబుతూ ఎక్స్ వేదికగా రిషబ్ పంత్ మరో పోస్ట్ పెట్టాడు. ఈ సిరీస్‌లోని మిగతా మ్యాచ్‌ల్లో భారత జట్టు తిరిగి పుంజుకుంటుందని అభిమానులకు హామీ ఇచ్చాడు. "ఈ ఆట పరిమితులను పరీక్షిస్తుంది. పడగొడుతుంది, పైకి లేపుతుంది. మళ్లీ వెనక్కి విసిరేస్తుంది. కానీ ఈ ఆటను ఇష్టపడేవారు ప్రతిసారీ బలవంతులుగా మారతారు. అద్భుత రీతిలో ప్రేమాభిమానాలతో మద్దతు తెలిపిన బెంగళూరు ప్రేక్షకులకు ధన్యవాదాలు. మేము తిరిగి బలంగా పుంజుకుంటాం" అని ఎక్స్ పోస్టులో పంత్ పేర్కొన్నాడు.

కాగా బెంగళూరు టెస్టులో పర్యాటక జట్టు న్యూజిలాండ్ చిరస్మరణీయ విజయాన్ని అందుకుంది. దాదాపు 36 ఏళ్ల తర్వాత భారత్ గడ్డపై కివీస్ తొలి విజయాన్ని అందుకుంది. చివరిసారిగా 1988లో భారత్ గడ్డపై న్యూజిలాండ్ టెస్ట్ విజయాన్ని సాధించింది. ఆ తర్వాత మళ్లీ ఇదే మొదటిసారి కావడం గమనార్హం. భారత గడ్డపై న్యూజిలాండ్ మొత్తం 37 టెస్టు మ్యాచ్‌లు ఆడగా ఇది మూడవ విజయం. ఇక 2000 తర్వాత భారత్‌లో టెస్ట్ మ్యాచ్ నాలుగవ ఇన్నింగ్స్‌లో 100 పరుగుల లక్ష్యాన్ని విజయవంతంగా ఛేదించిన తొలి పర్యాటక జట్టుగా న్యూజిలాండ్ నిలిచింది. ఇక భారత్-న్యూజిలాండ్ మధ్య అక్టోబరు 24 నుంచి పుణెలో రెండవ టెస్టు మొదలు కానుంది. చివరిదైన మూడవ టెస్టు నవంబర్ 1 నుంచి ముంబైలోని వాంఖడే స్టేడియం వేదికగా షురూ కానుంది.

# మహిళల టీ20 వరల్డ్ కప్ చాంపియన్ కివీస్

### ఫైనల్లో సఫారీలు చిత్తు

### అటు పురుషులు.. ఇటు మహిళలు

### న్యూజిలాండ్ డబుల్ ధమాకా

**న్యూజిలాండ్ పురుషులు, మహిళల జట్లు ఒకేరోజు చరిత్రాత్మక విజయాలతో మురిపించాయి. టామ్ లాథమ్ సారథ్యంలోని పురుషుల జట్టు 36 ఏళ్ల తర్వాత భారత గడ్డపై తొలి టెస్టు విజయాన్ని అందుకోగా.. సోఫీ డివైన్ నేతృత్వంలోని మహిళల బృందం ఫైనల్లో దక్షిణాఫ్రికాను చిత్తుచేసి తొలిసారి టీ20 ప్రపంచ కప్ చాంపియన్‌గా అవతరించింది.**




దుబాయ్: మహిళల టీ20 ప్రపంచ కప్‌లో న్యూజిలాండ్ జట్టు కొత్త చాంపియన్‌గా ఆవిర్భవించింది. ఆదివారం జరిగిన ఫైనల్లో ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టిన ఆ జట్టు 32 పరుగులతో దక్షిణాఫ్రికాపై ఘన విజయం సాధించింది. తొలుత కివీస్ 20 ఓవర్లలో 158/5 స్కోరు చేసింది. అమీలీ కెర్ (43), బ్రూక్ హాలీ డే (38), సుజీ బేట్స్ (32) సత్తా చాటారు. ఎం లాబా రెండు వికెట్లు పడగొట్టింది. ఛేదనలో దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 126/9 స్కోరుకే పరిమితమై ఓడింది. వోల్వార్ట్ (33), బ్రిట్స్ (17), ట్రయన్ (14) మినహా అంతా విఫలమయ్యారు. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్', 'సిరీస్' అమీలీ కెర్ మూడు వికెట్లు పడగొట్టింది. 2009, 2010 టోర్నీలలో రన్నర్‌పగా నిలిచిన న్యూజిలాండ్ ఈసారి మాత్రం ట్రోఫీని దక్కించుకుంది. ఇది తొమ్మిదో టీ20 ప్రపంచ కప్‌కాగా.. గత 8 సార్లలో ఆసీస్ 6 సార్లు, ఇంగ్లండ్, వెస్టిండీస్ ఒక్కోసారి విజేతగా నిలిచాయి.

**ఒత్తిడికి చిత్తు:**

ఛేదనలో ఓపెనర్లు శుభారంభం ఇచ్చినా.. మిగతా బ్యాటర్లు ఒత్తిడికి చిత్తవడంతో సౌతాఫ్రికాకు ఓటమితప్పలేదు. కెప్టెన్ వోల్వార్ట్, బ్రిట్స్ ధాటిగా ఆడి మొదటి వికెట్‌కు 51 పరుగులు జోడించారు. ఏడో ఓవర్లో బ్రిట్స్ (17)ను జొనాస్ అవుట్ చేయగా, పదో ఓవర్లో కీలకమైన వోల్వార్ట్‌తోపాటు బాష్ (9)ను పెవిలియన్ చేర్చిన కెర్ సఫారీలకు డబుల్ షాకిచ్చింది. అప్పటికే కొండెక్కిన రన్‌రేట్‌ను అధిగమించలేక సౌతాఫ్రికా వరుస వికెట్లు చేజార్చుకుని ఓటమి పాలైంది. దాంతో వరుసగా రెండోసారీ సఫారీలు రన్నర్‌పగానే నిలవాల్సి వచ్చింది. 2023లో ఆ జట్టు ఆస్ట్రేలియా చేతిలో ఓటమి పాలైంది.

**ఆ ముగ్గురి దూకుడు:**

టాపార్డర్‌లో కెర్, బేట్స్, మిడిలార్డర్‌లో హాలీ డే దూకుడుగా ఆడడంతో కివీస్ పటిష్ట స్కోరు చేసింది. రెండో ఓవర్లో ప్లిమ్మెర్ (9)ను అవుటైనా బేట్స్, కెర్ వేగంగా ఆడి రెండో వికెట్‌కు 37 పరుగులు జత చేశారు. అనంతరం ధనాధన్ బ్యాటింగ్‌తో హాలీ డే, కెర్ నాలుగో వికెట్‌కు 57 పరుగులు జోడించారు.

**సంక్షిప్తస్కోర్లు**

న్యూజిలాండ్: 20 ఓవర్లలో 158/5 (కెర్ 43, హాలీ డే 38, బేట్స్ 32, ఎం లాబా 2/31). దక్షిణాఫ్రికా: 20 ఓవర్లలో 126/9 (వోల్వార్ట్ 33, బ్రిట్స్ 17, ట్రయన్ 14, కెర్ 3/24, మెయిర్ 3/25).



# వెకేషన్ లో త్రిష..ఎంత అందంగా అంటే!



అందాల త్రిష మొరాకో వెకేషన్లో ఉన్న సంగతి తెలిసిందే. అమ్మడు ఎన్నడు లేనంతగా ఈసారి వెకేషన్ నుంచి ప్రతీ అప్ డేట్ ఎప్పటికప్పుడు అందిస్తుంది. ఇటీవలే స్లీవ్ లెస్ టాప్ సూట్ ధరించిన ఫోటోలు నెట్టింట వదిలింది. లొకేషన్ నుంచి ఓ బుడతడి తో దిగిన ఫోటోలు కూడా పంచుకుంది. అందమైన లొకేషన్‌లో తన ఫ్రెండ్స్ గ్యాంగ్‌తో కలిసి తిరుగుతూ.. రుచికరమైన సంప్రదాయ రుచులను ఆస్వాదించింది. ఇందుకు సంబంధించిన స్టిల్స్ ఇప్పటికే నెట్టింట వైరల్ అయ్యాయి.

తాజాగా అదే సిరీస్ నుంచి మరిన్ని ఫోటోలు వదలింది. అయితే ఈసారి అమ్మడు బ్యూటీ ఎలివేషన్ పై ఫోకస్ పెట్టింది. ఎలాంటి స్టైలిష్ దుస్తుల్లో కాకుండా సంప్రదాయ దుస్తుల్లో పద్దతిగా హైలైట్ అయింది. కాళ్లను మొత్తాన్ని కవర్ చేస్తూ స్కర్ట్ ని ధరించి దానిపై మ్యాచింగ్ బ్లాక్ కలర్ టీషర్ట్ ధరించింది. మరోపిక్ లో పొడవైన దుస్తుల్లో మరింత అందంగా ముస్తాబైంది. అలాగే బ్లూ కలర్ దుస్తుల్లో సైతం అంతే షైనింగ్ అవుతుంది. చివరిగా జీన్స్ ప్యాంట్ పై కాంబినేషన్ రంగు ధరించి చూపరులను ఆకర్షిస్తుంది. అన్నింటిలోనూ కామన్ గా ఓకే రకం హ్యాండ్ బ్యాగ్ భుజాన వేసుకుంది. అలాగే వేడిని తట్టుకునేలా బ్లాక్ గాగూల్స్ ధరించింది. ఇక అమ్మడి మ్యాకప్ అలం కరణ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఆ బ్యూటీకి మ్యాకప్ అవసరం లేదన్నది అభిమానుల అభిప్రాయం. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. త్రిష అందానికి యువత ఫిదా అవుతుంది. వయసుతో పాటు అమ్మడు అందం కూడా రెట్టింపు అవుతుందంటూ కామెంట్లు పోస్ట్ చేస్తున్నారు. ప్రస్తుతం త్రిష వయసు 41. కానీ 30 బ్యూటీలాగే మురిపిస్తోంది. ఇక త్రిష సినిమాల సంగతి చూస్తే.. ప్రస్తుతం విదా ముయార్చి, విశ్వంభర, గుడ్ బ్యాడ్ అగ్లీ, రామ్, థగ్ లైఫ్ లాంటి భారీ పాన్ ఇండియా ప్రాజెక్టులను లైన్‌లో పెట్టింది త్రిష. వాటిలో కొన్ని షూటింగ్ కూడా పూర్తి చేసుకున్నాయి.

# మీనాక్షికి మంచి రోజులొచ్చినట్టేనా..?

సుశాంత్ హీరోగా వచ్చిన ఇచ్చట వాహనములు నిలపరాదు సినిమాతో హీరోయిన్ గా టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది మీనాక్షి చౌదరి. ఆ తర్వాత వరుసగా యువ హీరోల సరసన ఛాన్స్ అందుకుంది. ఐతే మహేష్ బాబుతో గుంటూరు కారం, తమిళ హీరో దళపతి విజయ్ తో గోట్ సినిమాలో నటించిన మీనాక్షి ఆ సినిమాలతో పెద్దగా మెస్మరైజ్ చేసింది ఏమి లేదు. ఐతే అమ్మడు మాత్రం ఇప్పుడు వరుస సినిమాలతో రాబోతుంది. ముఖ్యంగా నెల రోజుల్లోనే 3 సినిమాలతో తన లక్ టెస్ట్ చేసుకుంటుంది మీనాక్షి చౌదరి. మీనాక్షి చౌదరి ప్రస్తుతం దుల్కర్ సల్మాన్ తో లక్కీ భాస్కర్ సినిమా చేస్తుంది. ఆ సినిమా నవంబర్ ఫస్ట్ వీక్ రిలీజ్ అవుతుంది. ఇదే కాకుండా విశ్వక్ సేన్ తో మెకానిక్ రాకీ, వరుణ్ తేజ్ మట్కా సినిమాల్లో నటిస్తుంది. ఐతే ఈ సినిమాలన్నిటిలో కూడా మీనాక్షి లీడ్ హీరోయిన్ గా నటించడం విశేషం. తప్పకుండా ఈ సినిమాల ఫలితాలు అమ్మడి కెరీర్ కి మంచి బూస్ట్ ఇస్తాయని చెప్పొచ్చు. మంచి ఫాంలోకి రావాల్సిన టైం లో మీనాక్షి ఇలా సైడ్ రోల్స్ చేయడంతో ఆడియన్స్ షాక్ అయ్యారు. కానీ అమ్మడు త్వరగానే తిరిగి కరెక్ట్ రూట్ లోకి వెళ్తుంది. రాబోతున్న సినిమాల్లో ఏ ఒక్క రోల్ క్లిక్ అయినా సరే మీనాక్షికి మంచి రోజులు వచ్చినట్టే అని చెప్పొచ్చు. అటు మహేష్, విజయ్ లాంటి హీరోలతో చేసినా యువ హీరోలకు అమ్మడు బెస్ట్ ఆప్షన్ అనిపిస్తుంది. ఎలాగు తన ఛార్మింగ్ తో ఎట్రాక్ట్ చేస్తున్న ఈ అమ్మడు కొద్దిగా ట్రై చేస్తే సౌత్ టాప్ హీరోయిన్ రేంజ్ కి వెళ్లే ఛాన్స్ కూడా ఉంది. మీనాక్షి కూడా తన ప్రతి సినిమాకు తన ఫుల్ ఎఫర్ట్స్ పెట్టేస్తుంది. రాబోయే సినిమాలకు అమ్మడికి కాస్త లక్ ఫేవర్ చేస్తే మాత్రం మీనాక్షి మేనియా కొనసాగించే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు. మరి మీనాక్షి లక్ ఎలా ఉంది.. ఈ 3 సినిమాల తర్వాత అమ్మడి ఫేట్ మారుతుందా లేదా అన్నది చూడాలి. విశ్వక్, దుల్కర్, వరుణ్ తేజ్ ముగ్గురు యువ హీరోలతో మీనాక్షి మూవీస్ ఆమె కెరీర్ కు ఎంతమేరకు హెల్ప్ అవుతాయన్నది చూడాలి.



# 'సప్తసాగరాలు' పాప.. ఎంత క్యూట్ గా ఉందో..

'సప్తసాగరాలు దాటి' మూవీతో హీరోయిన్ గా అందరి దృష్టిని ఆకర్షించిన బ్యూటీ రుక్మిణి వసంత్. ఈ కన్నడ భామకి 'బీర్బల్' అనే సినిమాతో హీరోయిన్ గా తెరంగేట్రం చేసింది. తరువాత హిందీలో 'అప్ స్టైర్స్' అనే మూవీలో నటించింది. అయితే రక్షిత్ శెట్టికి జోడీగా చేసిన 'సప్తసాగరాలు దాటి సిరీస్' మాత్రం ఆమెకి స్టార్ హీరోయిన్ ఇమేజ్ తీసుకొచ్చింది. ఈ సినిమా తర్వాత వెనక్కి తిరిగిచూసుకునే అవకాశం లేకుండా వరుస ఛాన్స్ లు అందుకుంటుంది. కన్నడంలో శ్రీమురళికి జోడీగా 'భఘీర సినిమాలో రుక్మిణి వసంత్ నటించింది. ఈ మూవీ రిలీజ్ కి రెడీ అవుతోంది. మరో వైపు తెలుగులో నిఖిల్ కి జోడీగా 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' అనే చిత్రంలో నటిస్తోంది. సుధీర్ వర్మ దర్శకత్వంలో ఈ మూవీ తెరకెక్కుతోంది. ఇక కన్నడంలో శివరాజ్ కుమార్ తో 'భారతీ రంగల్' చిత్రంలో చేస్తోంది. వీటితో పాటు తమిళంలో విజయ్ సేతుపతికి జోడీగా 'ఏస్' అనే మూవీలో నటిస్తోంది. అలాగే శివ కార్తికేయన్ హీరోగా మురుగదాస్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రంలో కూడా హీరోయిన్ గా కన్ఫర్మ్ అయ్యింది. ఇలా ప్రస్తుతం రుక్మిణి వసంత్ చేతిలో అరడజను సినిమాల వరకు ఉన్నాయి. ఇదిలా ఉంటే ఎన్టీఆర్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కనున్న సినిమాలో హీరోయిన్ గా రుక్మిణి వసంత్ పేరు వినిపిస్తోంది. ఇప్పటికే ఆమె ప్రాజెక్ట్ కోసం సైన్ చేసిందని టాక్ నడుస్తోంది.

Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986